
## బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘనంగా లక్షమల్లెల పూజ



**దశ సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుచున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం ఘనంగా లక్షమల్లె పుష్పార్చన నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు స్వామివారిని పట్టు వస్త్రాలతో అలంకరించి శ్రీ విష్ణు సహస్రనామాలతో భక్తులందరూ స్వామివారిని కీర్తించుచుండగా లక్ష మల్లెలతో స్వామివారిని అర్చనలతో ఆరాధించారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం పట్టణంలోని పురవీధులలో గరుడ వాహన సేవ నిర్వహించారు. కోలాటాల బృందాలతో భజనలతో మంగళ వాయిద్యాలతో పట్టణ పురవీధులలో స్వామి ఘనంగా ఊరేగారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద వికాస తరంగిణి ఆధ్వర్యంలో బాటసారిలకు మజ్జిగ పంపిణీ చేశారు వికాస తరంగిణి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని వేణుగోపాలాచార్యులు తెలిపారు వేసవి కాలంలో ఎండల తాకిడికి ప్రజలు అల్లాడుతున్నారని పట్టణానికి వచ్చిపోయే ప్రజలకు వికాస తరంగిణి సభ్యుల సహకారంతో మధ్యాహ్నం సమయంలో మజ్జిగ వితరణ చేస్తున్నట్లు వేణుగోపాలచార్యులు తెలిపారు. ఈరోజు జరిపిన వితరణలో శ్రీరంగం శ్రీనివాస్ పద్మ, కల్పకూరి శ్రీశైలం స్వప్న దంపతుల ఆర్థిక సహకారంతో మజ్జిగ వితరణ జరిపినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సూర్యాపేట శాఖ బాధ్యులు బజ్జూరి కృష్ణయ్య, తాటికొండ మంజుల, గజ్జల రవీందర్, కందగట్ల శ్రీనివాస్, దంతాల నాగరాజు, గుండా శ్రీనివాస్, బూర నాగరాజు, మట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరిన సామాజిక సేవకుడు శ్రీరామ్ వెంకటేష్



**దశ, ఓయూ :** తార్నాకకు చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు శ్రీరామ్ వెంకటేష్ భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం తార్నాక స్ట్రీట్ నెంబర్ 3లోని తన నివాసం నుంచి దాదాపు 200 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. మూడు రంగులు జెండాలతో, కాషాయ జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి బర్కత్ పురలోని బిజేపి సిటీ కార్యాలయం వరకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్రెడ్డి సమక్షంలో శ్రీరామ్ వెంకటేష్ బిజేపిలో చేరారు. అంతకంటే ముందుగా తార్నాకలోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ సమర్థవంతమైన పరిపాలనకు ఆకర్షితులమై బిజేపిలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యం





❖ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**దశ సూర్యాపేట ప్రతినిధి :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, త్రాగు నీరు, విద్యా, వైద్యం లపై అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని అధికారులు మానిటరింగ్ చేస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి ఏ విధంగా పరిష్కారం చేయాలనేది కార్యచరణ తో ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించాలని తెలిపారు.

పిహెచ్సి లను బలోపేతం చేసే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బందితో గ్రామాలలో వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం కోదాడ నియోజకవర్గంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఫోటోతో కూడిన మెమొంటో మండలం వారీగా అందించారు .

ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, డీఎఫ్ ఓ సతీష్, ఆర్డీవో సూర్యనారాయణ ఎస్సీ డీడీ దయానందరాణి మున్సిపల్ కమిషనర్ రమాదేవి అడిషనల్ పిడి సురేష్, అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తంగేళ్ల కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

❖ శుభాకాంక్షలు తెలిపిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పోతు భాస్కర్ లు

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా ప్రజల ఆరాధ్యదైవం అయిన శ్రీశ్రీశ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తంగేళ్ల కర్ణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది ల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

దండుమైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభీక్షంగా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్ సునీల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, వెంకన్న నాయక్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట లో ఘనంగా ప్రారంభమైన “ఏఆర్ఏ డిజిటల్ మీడియా”



**దశ, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని కోత్తపేట డాక్టర్స్ కాలనీలో నూతన డిజిటల్ మీడియా సంస్థ “ఏఆర్ఏ డిజిటల్ మీడియా” కార్యాలయం శనివారం ఘనంగా ప్రారంభమైంది. “Agency For Rising Art ists” అనే ట్యాగ్‌లైన్‌తో ప్రారంభమైన ఈ సంస్థ డిజిటల్ మీడియా రంగంలో కొత్త ఆలోచనలు, సృజనాత్మక కంటెంట్, యువ ప్రతిభలకు వేదికగా నిలవాలని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు మీడియా, సినీ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, వల్లూరి రాజా శేఖర్లు మాట్లాడుతూ డిజిటల్ ప్రపంచంలో ప్రతిభ ఉన్న యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియా ప్రమోషన్స్, డిజిటల్ బ్రాండింగ్, ఈవెంట్ కవరేజ్, ఆర్టిస్టుల ప్రమోషన్ వంటి విభాగాల్లో సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. కళారంగంలో



ఎదగాలనుకునే యువ ప్రతిభలను ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నామని, సరికొత్త టెక్నాలజీతో నాణ్యమైన సేవలు అందించేందుకు సంస్థ కట్టుబడి ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు.. ప్రారంభోత్సవానికి హాజరైన అతిథులు సంస్థ భవిష్యత్తులో మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



## తార్నాక శ్రీ చైతన్యకు పదో తరగతిలో 100%ఫలితాలు

❖ పదవ తరగతి ఫలితాలలో తార్నాక


❖ శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

**దశ, ఓయూ:** తార్నాక శ్రీ చైతన్య స్కూల్ పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. గీతార్థ, శ్రీజ 586 మార్కులతో టాప్‌లో నిలిచారు. తర్వాత స్థానాలలో రోహన్ ప్రభాత్ 580, వరుణ్ నవదీప్ లు 579, జైన 578, రాగిద్ది నాగ సహస్ర 573 మార్కులు సాధించారు. 57 మంది విద్యార్థులు 500 పైగా మార్కులకు పైగా సాధించడం విశేషం. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మొత్తం 100 శాతం ఉత్తీర్ణత సాధించడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో నారాయణగూడ ఏజీఎం మొగల్ నూర్ మహమ్మద్ అలీ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకటేష్, కోఆర్డినేటర్స్ పుల్లారావు రాజేంద్రప్రసాద్, డీన్ సృజన్, సి ఇన్చార్జ్ కనకరాజు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు కీ. శే.అంపాల పద్మారెడ్డి కి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్

**దశ, ఓయూ :** నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కీ. శే. అంపాల పద్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారినివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్. ఈ సందర్భంగా వారు పద్మారెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.

వారు లేని లోటు పార్టీ కి నాచారం ప్రజలకు తీరనిది అని తెలియచేసారు.ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, మరియు ఇతర నాయకులు మిత్రులు పాల్గొని పద్మారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, బిరధార్ హన్మంత్,గందమళ్ళ గోపి, చింటూ,అపర్ణ గౌడ్,మంజులవాని, పార్వతి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



03

జ్వాల దశ

నిజం.. నిర్భయంగా..

ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట

ఆదివారం 03-05-2026

WWW.DASHANEWS.COM





# రాధిక స్కూల్ విద్యార్థులు భేష్








❖ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

❖ రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఘన సన్మానం



**దశ, మణుగూరు:** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం ప్రాంతాలకు చెందిన రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు విశిష్ట ఫలితాలు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. అత్యున్నత మార్కులతో మెరిసిన విద్యార్థులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగాల కల్పితరెడ్డి 586/600, జి. నక్షత్ర కృతి 577, బి. ధనలక్ష్మి 576/600, పి. మురళీకృష్ణ 572/600, సాయి సుజిత్ 572/600, శామ్యూల్ 564/600, మహమ్మద్ పాషా 564/600, అశ్వత్ సాయి 564/600, డి. హరిణి 560/600 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. అదేవిధంగా 500 పైగా మార్కులు సాధించిన 45 మంది విద్యార్థులను కూడా అభినందించారు. విద్యార్థుల కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతిభను కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక అధ్యయన ప్రణాళికలు, అదనపు తరగతులు, క్రమశిక్షణతో కూడిన బోధనా విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు పోటీ తత్వం, విలువల దిశగా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లువిరిసాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాధిక స్కూల్ డైరెక్టర్లు సిహెచ్ జయసింహారెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్‌ప్రిన్సిపల్ నరేష్, ఇన్‌ఛార్జ్ ఉష, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**దశ, మణుగూరు:** పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరు పట్టణంలో కనీసం ప్రయాణికుల నిరీక్షించేందుకు బస్సు షెల్టర్ లేకపోవడం గమనార్హం. చివరకు భానుడు తన ప్రతాపం చూపిస్తూ విపరీతమైన ఎండలు కొడుతుండటంతో ప్రయాణికులకు రోడ్డు పక్కనే ఉన్న చెట్టు ఆధారమైంది. పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరులో ఒక బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు మండిపడుతున్నారు. గతంలో బస్‌షెల్టర్ పెట్టేందుకు స్థలం పరిశీలన చేసి షెల్టర్ పెట్టేందుకు నిర్ణయించారు. కానీ నేటి వరకు బస్ షెల్టర్ నిర్మించలేదు. ఒక్కరి కోసం వంద మందిని ఇబ్బంది పెట్టి ఆలోచన సరైంది కాదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్‌లో బస్ షెల్టర్ నిర్మాణం చేయాలని ప్రయాణికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మాజీ MLA మెచ్చా పర్యటన విజయవంతం చేయండి

**దశ, చంద్రుగొండ:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో మాజి MLA మెచ్చా నాగేశ్వరావు పర్యటనను విజయవంతం చేయాలని చంద్రుగొండ మండల BRS పార్టీ కన్వీనర్ దారా వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం ఉదయం 10 గంటలకు దామర చర్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన, 10.30 గంటలకు అయ్యానపాలెం లక్ష్యా గార్డెన్ లో ఓనీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. 11గంటలకు రావికంపాడు గాలం రవి ఇంటి దగ్గర ఓనీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని, రేపల్లెవాడ BRS నాయకులు పుచ్చకాయల నడిపి కృష్ణ తండ్రి పుచ్చకాయల వెంకటరత్నం దశదిన కార్యక్రమంలో పాల్గొంటారు. కావున మండలంలో గల BRS నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని కోరారు.



## రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం

**దశ, మణుగూరు:** మణుగూరు మండలం ఆదర్శనగర్‌లో మోట్ల వాగు పై ఇరువైపులా సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుభూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పనులను ప్రారంభించారు. వర్షాకాలంలో మోట్ల వాగు ఉద్ధృత ప్రవాహం కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం కీలకంగా మారనుంది. వాగు తీర ప్రాంతాలకు భద్రత, వరద ముప్పు నివారణ, పరిసర కాలనీల రక్షణ, శాశ్వత మౌలిక వసతుల అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది



❖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**దశ, దుమ్ముగూడెం:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎస్పి రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం

*- రేణుక అక్షర మహిళా మండలి*



**మణుగూరు :** మణుగూరు మండలం సమితి సింగారం పంచాయితీలోని రాజీవ్ గాంధీ నగర్ లో పారిశుద్ధ్యం లోపించడంతో రేణుక అక్షర మహిళా మండలి శనివారం ఘాటుగా స్పందించింది. పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సెక్రటరీని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. చర్యలు తీసుకోకపోతే గ్రామ ప్రజలతో కలిసి పంచాయితీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనం సరోజ సభ్యులు ఎండి షబానా కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ, బాడిష పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం నేరం: AE వేణుగోపాల్

**దశ, పినపాక:** పినపాక మండలం వెంకటరావుపేట గ్రామంలో విద్యుత్ ప్రమాదాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ హాజరై మాట్లాడారు. విద్యుత్ చౌర్యం చట్ట విరుద్ధమని, ఇది ప్రమాదాలకు దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. అక్రమ కనెక్షన్లు, నాసిరకం వైర్లు ఉపయోగించడం వల్ల అగ్ని ప్రమాదాలు, ప్రాణాపాయాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.




## కనకదుర్గా అమ్మవారి మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

**దశ, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండలం, గండుగులపల్లిలో శ్రీ నాగెళ్ల ముత్యాలమ్మ మరియు శ్రీ కనకదుర్గా అమ్మవార్ల తిరునాళ్ళ మహోత్సవంలో కమిటీ ఆహ్వానం మేరకు శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ MLA, BRS పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ వారు మెచ్చా గారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శేషుబాబు, తుమ్మల లక్ష్మణ్ రావు, మండవ సత్య, అప్పాని రమేష్, ధనేకుల కృష్ణారావు, కుకలకుంట వెంకటేశ్వర్లు, గాంధీ, కూచిపూడి చందర్ రావు, కుసంపూడి నరేష్, తుమ్మల శంకర్ రావు, ఎర్ర వసంతరావు, నరకుల్ల కృష్ణారావు, తుమ్మల ఉమా, కుంట ఏడుకొండలు, ఎలమంచి రమణారావు, పుల్లారావు, ముదుపూడి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

❖ పినపాక నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

❖ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, మణుగూరు :** 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అన్ని శాఖల అధికారులు, విభాగాధిపతులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది ఈ సమావేశానికి హాజరై ప్రభుత్వ లక్ష్యాల సాధనపై చర్చించారు. సమావేశంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు మరియు వినతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ, పనుల్లో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిపాలనలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పరిపాలన చేరడం అని పేర్కొంటూ, 99 రోజుల ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, నియోజకవర్గ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## KTR ని కలిసిన సింధు తపస్వీ

**దశ, కొత్తగూడెం:** BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ KTRని శనివారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏడో డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన సింధు తపస్వి కలిశారు. హైదరాబాద్‌లోతెలంగాణ భవన్‌లో ఆమె KTRని కలిసి కొత్తగూడెంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్‌గా గెలుపొందిన సింధు తపస్వీని ఆయన అభినందించారు.

